# COMMUNIST PARTY OF INDIA (MARXIST)
## Telangana State Committee

M.B.Bhavan, H. No.1-1-60/2, RTC 'X' Roads, Hyderabad -20.
Ph. 040- 27665011 /12, Fax : 27665013, Email-cpimtelangana@gmail.com


తేది: 02.04.2021

## ఉద్యోగ ఖాళీలను వెంటనే భర్తీ చేయాలి
## ఆత్మహత్య చేసుకున్న సునీల్ కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకోవాలి

తెలంగాణ రాష్ట్రం వస్తే తమకు ఉద్యోగాలు వస్తాయని నిరుద్యోగులు ఎంతో ఆశతో ఎదురుచూసారు. రాష్ట్రం వచ్చి ఏడేళ్ళు అవుతున్నా వారి ఆశ నిరాశగానే మిగిలింది. త్వరలో 50 వేల ఉద్యోగాలు ఇస్తామని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించినా నేటికీ అది అమలుకు నోచుకోలేదు. ఉద్యోగాలు ఇవ్వకపోవడం వల్లనే తాను ఆత్మహత్య చేసుకుంటున్నట్లు కాకతీయ యునివర్సిటీ విద్యార్థి బోడ సునీల్ నాయక్ వీడియోలో మాట్లాడి గత వారం రోజుల క్రితం ఆత్మహత్యకు పూనుకుని, నిమ్స్‌లో చికిత్స పొందుతూ ఈరోజు మరణించారు. సునీల్ మృతికి సీపీఐ(ఎం) తెలంగాణ రాష్ట్ర కమిటీ తీవ్ర సంతాపం తెలియజేస్తూ, వారి కుటుంబసభ్యులకు సానుభూతిని తెలియజేస్తున్నది. ఉద్యోగ భర్తీల కోసం నిరుద్యోగులు ఎవరూ ఆత్మహత్యలకు పాల్పడకుండా పోరాడి సాధించుకోవాలని నిరుద్యోగులకు విజ్ఞప్తి చేస్తున్నది.

సునీల్ కుటుంబానికి న్యాయం చేయాలని కోరుతూ హైదరాబాదు గాంధీ ఆసుపత్రి వద్ద ఎస్ఎఫ్ఐతో పాటు, వామపక్ష విద్యార్థి మరియు యువజన సంఘాలు నిరసన వ్యక్తం చేస్తుంటే పోలీసులు వారిని అరెస్ట్ చేయడం దుర్మార్గం. వరంగల్ అర్బన్ జిల్లాలో శాంతియుతంగా నిరసన తెలియజేసిన విద్యార్థి సంఘాల వారిని అరెస్టు చేసి వివిధ సెక్షన్ల క్రింద నమోదు చేయడాన్ని సీపీఐ(ఎం) తీవ్రంగా ఖండిస్తున్నది.

సునీల్ నాయక్ ఆత్మహత్యకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బాధ్యత వహించాలని, వారి కుటుంబానికి నష్టపరిహారంతో పాటు, ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని, ఖాళీగా ఉన్న ఉద్యోగాలకు నోటిఫికేషన్లు జారీ చేసి వాటిని వెంటనే భర్తీ చేసి నిరుద్యోగులను ఆదుకోవాలని సీపీఐ(ఎం) డిమాండ్ చేస్తున్నది.

**(తమ్మినేని వీరభద్రం)**
**కార్యదర్శి**